

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి



శుక్రవారం 20 డిసెంబర్ 2024 5 పేజీలు


# యాసంగి పెట్టుబడి ఎట్లా.. ?

- చాలా జిల్లాల్లో దుక్కులు దున్ని.. నాటు వేస్తున్న రైతులు
- రైతుభరోసాపై అస్పష్టత. రైతులకు తప్పని పెట్టుబడి తిప్పలు
- ఇంకా పూర్తికాని రుణమాఫీ..! బ్యాంకుల నుంచి అందని కొత్త రుణాలు





సూర్య కామారెడ్డి.

రాష్ట్రంలో యాసంగి పంట సాగు విషయం లో రైతుల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వం నుంచి అందాల్సిన రైతుభరోసాపై అస్పష్టత నెలకొనడం,తో రుణమాఫీ ఇంకా పూర్తిగాక బ్యాంకుల నుంచి కొత్త రుణాలు అందే పరిస్థితి లేకపోవడంతో. యాసంగికి పెట్టుబడులు ఎలాగని రైతులు దిగులు చెందుతున్నారు. మళ్లీ ప్రైవేటు అప్పుల కొరకు వ్యాపారులను,ఆశ్రయిస్తున్నారు, మళ్ళీ సామాన్య రైతులకు మళ్లి అప్పుల దుస్థితి వస్తుందా? అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

2లో

## పక్కాగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

ఇందిరమ్మ ఇళ్ళ సర్వేను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. మోర్తాడ్ మండల కేంద్రంలో, వడ్యాట్ గ్రామంలో కొనసాగు తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ గురు వారం పరిశీలించారు. సర్వేయర్లు దరఖాస్తు దారుల ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తున్న తీరును పరిశీలిం చారు. మొబైల్ యాప్ లో నమోదు చేసిన వివరాలు దరఖాస్తుదారుల వాస్తవ వివరాలతో సరిపోయాయా లేదా అన్నది గమనించి, అధికారు లకు పలు సూచనలు చేశారు. సర్వేను పకడ్బందీగా నిర్వహిం చాలని, దరఖాస్తుదారుల స్థితిగతులను క్షేత్రస్థా యిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి సమాచారాన్ని సేకరించి మొబైల్ యాప్ లో పొందు పరచాలని తెలిపారు. దరఖాస్తుదారులు ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి ఫొటోతో పాటు వారి ఫొటోను, స్వంత ఇల్లు అయితే నిర్ధారిత



డాక్యుమె ంట్లు కానీ, ఇంటి పన్ను చెల్లించిన రసీదు లను యాప్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. సొంత ఇల్లు నిర్మించుకు నేందుకు దరఖాస్తుదారు చూపిన నివేశన స్థలం, దాని డాక్యుమెంట్లను యాప్ లో పొందుపర్చాలని సూచి ంచారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా ఈ నెలాఖరులోగా సర్వే ప్రక్రియను పూర్తి (మిగతా 2లో)

మున్సిపల్ పరిధిలలో పారిశుధ్య పనులు

## నిరంతరం కొనసాగించాలి



### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య, కామారెడ్డి బ్యూరో**

మున్సిపల్ పరిధిలలో పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి జిల్లాలోని (మిగతా 2లో)

## సిమెంట్ సంచుల మధ్యలో పిల్లల చదువులా...?



### - ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణ దశలో ఉన్న భవనంలో లిటిల్ స్కాలర్ పాఠశాల తరగతులు నిర్వహణ

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

2లో





## కామారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా స్పందన

### - అదనపు కలెక్టర్ ను కలిసిన మున్సిపల్ కమిషనర్

**సూర్య కామారెడ్డి**

2లో

# విద్యార్థి దశలో క్రమశిక్షణతో ఉన్నప్పుడే ఉన్నత లక్ష్యాలను చేరుకోగలము

## - జిల్లా మానసిక వైద్యాధికారి డా. జి రమణ

**సూర్య కామారెడ్డి**



గురువారం జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం ఆధ్వర్యంలో లింగంపేట మండలానికి చెందిన కామారెడ్డి పట్టణ కేంద్రంలో దేవునిపల్లి యందు ఉన్న తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో మానసిక ఆరోగ్య అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సి పల్ వనితా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా మెంటల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ జి.రమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారని తెలిపారు. కార్య క్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ రమణ విద్యార్థులతో మాట్లాడుతూ గురుకుల విద్యార్థులు ప్రధానంగా మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నారని వాటిని అధిగమించడానికి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్నారు. ఈ దశలో విద్యార్థులు ప్రేమ సంబంధిత ఆకర్షణల కు లోనవుతారని అది కేవలం వయసు రీత్యా వచ్చే ఆలోచనలేనని వాటి పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. అంతేకా కుండా మొబైల్ వినియోగాన్ని కేవలం సమాచార సేకరణకు మాత్రమే వినియోగించాలని వినోదం కోసం వినియోగిస్తే మొబైల్ ఫోన్లకు బానిసలు అవుతామని, చదువుపై శ్రద్ధ తగ్గుతుందని తెలిపారు. పరీక్షా కాలంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావద్దని ముందు నుండే ప్రణాళిక ప్రకారంగా చదువుకోవాలని అందుకు తగ్గ మంచి వాతావరణాన్ని సృష్టించు కోవాలని తెలిపారు. ఈ వయస్సులో లక్ష్యాలను సాదించుకోకుండా వచ్చే అడ్డంకులను, మానసికంగా ఎదురయ్యే సమస్యలను వివరించారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకోవడమే కాకుండా క్రమశిక్షణా యుతంగా ఉండాలని, సామాజిక బాధ్యతతో మెలగాలని విద్యార్థులకు తెలిపారు. ఆందోళన, నిరాశ,నిస్పృహ,అతి కోపం,నిద్రలేమి, అతి నిద్ర లాంటి వాటిని ఎదుర్కొన్నట్లైతే దగ్గర్లోని దగ్గర్లోని మెడికల్ ఆఫీసర్ ని లేదా సైకియాట్రిస్ట్ ని సంప్రదించాలని సూచించారు.ఎటువంటి మానసిక సమస్యలకైనా ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 14416ని సైతం వినియోగించుకొని కౌన్సెలింగ్ పొందవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వర్కర్ డా.రాహుల్ కుమార్,ఆరోగ్య పర్యవేక్షకులు దేవకృప,అధ్యాపక సిబ్బంది ఇర్షానా బేగం,అలేఖ్య,శ్రీదేవి బోధన,బోధనేతర సిబ్బంది విద్యార్థినిలు,తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో కొనసాగుతున్న ఇందిరమ్మ యాప్ సర్వే

**సూర్య బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మండల కేంద్రంలో అర్హులైన వారిని గుర్తించేందుకు యాప్ సర్వే కొనసాగు తుంది. ఇందులో భాగంగా గురువారం గ్రామపంచాయతీ కార్యనిర్వాహణాధికారి మహేష్ గౌడ్ ఇంటింటి సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి యాప్ లో వివరాలను పొందుపరు స్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు లబ్ధిదారులు పూర్తి వివరాలు చెప్పి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచా యతీ సిబ్బంది చిన్న భూషణం తదితరులు ఉన్నారు

## పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి

**సూర్య కామారెడ్డి**



గ్రామీణ స్థాయిలో క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సాహం కల్పించేందుకు నిర్వహించే సీఎం కప్ క్రీడల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కామారెడ్డి విద్యార్థి డి. భరత్ రాజ్ (బీకాం కంప్యూటర్ సైన్స్ ద్వితీయ సంవత్సరం) 400 మీటర్ల పరుగు పందెంలో ,క్రాస్ కంట్రీ 10km విభాగాలలో వరుసగా ప్రథమ స్థానంలో నిలిచి పథకాలు గైకొని రాష్ట్రస్థాయికి ఎంపికైనట్టు ఇన్చార్జి పిడి డాక్టర్ జి. శ్రీనివాసరావు తెలిపారు. అదేవిధంగా ఇటీవల తెలంగాణ విశ్వవిద్యాలయం నిర్వహించిన ఇంటర్ కళాశాల 800 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించి జాతీయ స్థాయికి ఎంపికైనట్టు తెలిపారు.క్రీడల్లో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థి డి.భరత్ రాజ్ ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.కిష్టయ్య ఇన్చార్జి పిడి డాక్టర్ జి. శ్రీనివాసరావు ఎన్సిసి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ. సుధాకర్, ఏ. రాజేందర్, కే.శ్రీనివాస్,బాలాజీ మరియు అధ్యాపకులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన అధికారులు

**సూర్య రెంజల్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతు న్నటువంటి ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చేం దుకై చేపడుతున్నటువంటి సర్వేను తహసిల్దార్ శ్రవణ్ కుమార్, మండల అభివృద్ధి అధికారి వెంకటేష్ జాదవ్ పరిశీలించారు. రెంజల్ మండలంలోని బాగేపల్లి, సాటపూర్, నీలా, కంద కుర్తి గ్రామంలో చేపడుతున్నటువంటి ఇందిరమ్మ ఇంటి సర్వేను గురువారం పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ప్రకటబంధిగా నిర్వహించాలని ఎటువంటి పొరపాట్లలు లేకుండా జాగ్రత్త పడాలని సూచించారు. నిజమైన అర్హులైన వారికి గుర్తించేందుకై పూర్తి నివేదికతో పరిశీలన చేయాలన్నారు. యాప్ ఆన్లైన్ నమోదులో తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. ఆయన వెంట సూపరెంటెంట్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి మహబూబ్ అలీ, సాయిలు, శ్రీకాంత్, భాస్కర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేసిన దళిత, బహుజన నాయకులు

**సూర్య రెంజల్**



పార్లమెంట్ సమావేశాలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానిస్తూ వ్యాఖ్యలను చేసినటువంటి అమిత్ షా వెంటనే హోం మంత్రి పదవి నుండి తొలగించాలంటూ మాల మహానాడు యూత్ అధ్యక్షులు అబ్బోల్ల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. గురువారం రెంజల్ మండలంలోని సాటపూర్ చౌరస్తాలో దళిత మరియు బహుజనుల ఆధ్వర్యంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్ లో మాట్లాడిన విధానం, అంబేద్కర్ ను అవమానించిన తీరు, భారత దేశంలోని బహుజనులను అవమానించిన విధంగా ఉందని అన్నారు.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు ను పలకడం ఫ్యాషన్ అయిపోయింది అని అదే దేవుని పేరు స్మరణ చేస్తే ఏడు జన్మలకు సరిపడ పుణ్యం వస్తుందని అనడం సరికాదన్నారు. డాక్టర్ అంబేద్కర్ గారి భిక్షతో నేడు ఎంపీగా, కేంద్ర మంత్రి గా పదవీ అనుభవిస్తున్నారని అన్నారు.దళితులపై కపట ప్రేమ చూపిస్తూ అంబేద్కర్ పేరు ఉచ్చరించడమే పాపం అన్నట్లుగా చూపించడం ఆయన స్థాయికి తగదు అని హెచ్చరించారు. బహుజనుల దేవుడు అంబేద్కర్ అన్న విషయం మరువద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా యూత్ ఉపాధ్యక్షులు గైనీ కిరణ్, గోసంగి సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు పత్రి సురేష్,జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు సిరివెసు సంతోష్, మాలమహానాడు మాజీ మండల అధ్యక్షులు రాందాస్, దళిత నాయకులు లోక కృష్ణ, చిన్నోళ్ల రాకేష్, సరిదాస్, శ్రీకాంత్, రాజశేఖర్, సల్మాన్, ఇమ్రాన్, సాయికృష్ణ, చంద్రకాంత్, వినోద్, శ్రీను, అభిషేక్ తదితరులు ఉన్నారు.

## కబ్జాకు గురైన స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

**సూర్య- భిక్కనూర్**



మండల కేంద్రం శివారులో గ్రామ పంచాయతీకి సంబంధించిన భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేశారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కర్రోల్ల రాజు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అప్పటి సర్పంచ్ స్వర్గీయ శ్రీరామ్ నాగభూషణం స్థానిక పితిరి వాగు పక్కకు ఎకరం స్థలం స్మశానవాటిక కోసం కేటాయించారని,అక్కడ చాలామంది అంత్యక్రియలు కూడా జరిపారని ఇప్పుడు కొంతమంది వెంచర్ పేరుతో ఆ భూమిని కబ్జా చేశారని, కబ్జాకు గురైన స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాటికొండ స్వామి,సురేష్ పాల్గొన్నారు

## అయ్యప్ప ఆలయ అభివృద్ధికి 1లక్ష18వేల విరాళం అందజేసిన పిఎసిఎస్ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి అయ్యప్ప ఆలయ అభివృద్ధికి ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్ 1లక్ష 18వేల రూపా యల విరాళాన్ని ఆలయ కమిటీకి అంద చేసారు. బుధవారం రాత్రి జరిగిన అయ్య ప్ప మహా పడిపూజ సందర్భంగా ఈ విరాళాన్ని ఆయన తల్లి చేతుల మీదుగా నగదు రూపం లో కమిటీ గౌరవ అధ్యక్షులు చంద్రం గురు స్వామీ కి అందజేశారు. ఆలయ అభివృద్ధి కోసం మరింత సహకరిస్తానని సొసైటి వైస్ చైర్మన్ మత్తా మాల ప్రశాంత్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాథ్ స్వామి, కృష్ణ రెడ్డి స్వామి నాయకులు నునుగొండ శ్రీని వాస్ తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా కొనసాగిన సంత(అంగడి)

**సూర్య రెంజల్**



మండల కేంద్రంలో గురువారం ప్రారం భించిన సంత (అంగడి) జోరుగా కొనసాగింది. రెంజల్ గ్రామస్తులు ఏర్పాటుచేసిన సంత లోకి భారీగా వ్యాపారస్తులు రావడంతో సంత విని యోగదారులతో కిక్కిరిసి జోరుగా కొన సాగింది. సంతకు గ్రామస్తులతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల నుండి ప్రజలు భారీగా తరలివచ్చి సంతలో నిత్యవసర సరుకులను కొనుగోలు చేయడంతో భారీగానే వ్యాపారం కొనసాగిందని వ్యాపారస్తులు పేర్కొన్నారు. సంతలో ఏర్పాటు చేసిన వ్యాపారస్తులకు గ్రామ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భోజన వ్యవస్థను ఏర్పాటు చేశారు. చుట్టుప్రక్కల గ్రామాల వారికి కూడా రవాణా సౌకర్యం కొరకు ఫ్రీగా ఆటలను ఏర్పాటు చేపట్టారు. సంతలో కి వచ్చిన వ్యాపారులకు, వినియోగదారులకు ఎటువంటి ఆటంకాలు కలగ కుండా ఉండేందుకు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ నిర్వాకులు, కుల సంఘాల సభ్యులు సౌకర్యాలను, పర్యవేక్షణను ఏర్పాటు చేశారు.

## కామారెడ్డి పేద ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి మండలం గర్గుల గ్రామానికి చెందిన రమేష్ కుమారుడు తనీష్ అనారోగ్యంతో బాధపడుతూ అపరేషన్ చేయవలసిందని చెప్పగానే వాళ్ల కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఉన్నం దున కాంగ్రెస్ నాయకులను సంప్రదించగా వెంటనే మన ప్రియతమా నాయకుడు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి విషయం చెప్పడంతో షబ్బీర్ అలీ వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి రమేష్ కుమారుడు తనీష్ ప్రభుత్వం తరపు నుండి చికిత్స నిమిత్తం 3,00,000/-రూపాయల ఎల్.ఓ.సి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కీ రమేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాజీ సర్పంచ్‌ను సన్మానించిన గ్రామ యువత

**సూర్య రెంజల్**



మండలంలోని సాటపూర్ మాజీ సర్పంచ్ వికార్ పాషా ఇటీవల జాతీయ అవార్డు పొందడంతో గ్రామ యువత ఘనంగా సన్మానించారు. గురువారం గ్రామంలో మాజీ సర్పంచ్ కు బహుజన సాహితి అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన ఢిల్లీలో జాతీయ ఉత్తమ అవార్డును అందించడంతో మాజీ సర్పంచ్ కు స్థానిక గ్రామ యువత పూలమాల, శాలువతో ఘనంగా సన్మానించారు. సర్పంచ్ పదవి కాలంలో ఉన్నప్పుడు ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని ఆయన చేసిన సేవలను గుర్తించి జాతీయ అవార్డు అందించడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత పిట్ల భూమేష్, శ్రీకాంత్ ,సాయిలు , అర్జున్, సురేష్ ,నరేష్, ఇమ్రాన్, మారుతి, గంగాధర్, సంతోష్, షారుక్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

**సూర్య- బిక్కనూర్**



యూత్ కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు చెప్పారు. గురువారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీరామ్ వెంకటేష్ డిసిసి అధ్యక్షుడిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో గ్రామస్థాయిలో యూత్ కాంగ్రెస్ ను బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నిక లకు సిద్ధం కావాలన్నారు. అనంతరం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు

# బాలల హక్కులపై అవగాహన సదస్సు

సూర్య, బీర్కూర్.

బాలల హక్కులపై జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్స్ మాలోత్ మోహన్ మరియు వీణ పాఠశాల ఆవరణలో విద్యార్థులకు బాలల హక్కులపై అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా మాలోత్ మోహన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన బాలల హక్కులను పొందడం ప్రతి విద్యార్థి యొక్క హక్కుఅని అన్నారు, బాలల హక్కులను ఎవరైనా ఉద్దేశపూర్వకంగా భంగం కలిగిస్తే వారి పైన చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బాలల హక్కులతో పాటు విధులను కూడా పాటించాలని సూచించారు.బాలల అక్రమ రవాణా వివిధ మార్గాలలో జరుగుతున్నాయి దీని నివారణ చర్యలు కోసం అందరు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.బాలుల పైన చిన్న పెద్ద తేడా లేకుండా



లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని దీని నివారణ కోసం భారత ప్రభుత్వం POCSO చట్టం కింద కేసు నమోదు చేసి దోశులపై 7సంవత్సరాలు నుండి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడుతుందని బాలల హక్కులలో భాగంగా ఎవరైనా ఉద్దేశపూర్వకంగా అసభ్యంగా ప్రవర్తించాడని తెలుస్తే వెంటనే తల్లిదండ్రులకు లేదా బాలల ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.పిల్లలు తెలియకుండా మాదక ద్రవ్యాల వినియోగము చేసినట్టు అయితే భవిష్యత్తులో కలిగే అనార్ధాల గురించి పిల్లలకు చెప్పారు. సెల్ ఫోన్ వాడకం ఆరోగ్యానికి మంచిదికాదని బాలలకు తెలియ కుండానే అక్రమ రవాణా జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు . తల్లిదండ్రుల ఆశయలకు అనుగుణంగా ప్రభుత్వం కల్పించిన విద్యా వసతి పొందుతూ చదువులో మంచి ప్రావీణ్యం పొంది ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిల్లలకి సూచించాడు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. తద్వారా విద్య పేరు ప్రతిష్టలు వస్తాయని తెలిపారు . ఈ కార్యక్రమం లో జ్యోతిబాపూలే పాఠశాల ప్రిన్సిపల్ శివకు మార్,కేజీబీవీ పాఠశాల ప్రత్యేకాధికారిని గీత, అంగన్వాడీ టీచర్లు శివజ్యోతి, భానుబేగం, సారిక , తదితరులుపాల్గొన్నారు

## సాంకేతిక సైబర్ నేరాలను పసిగట్టాలి పోలీసులు

సూర్య కామారెడ్డి 03

జిల్లాలో జరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టడానికిపోలీసులు కళాజాత ప్రదర్శనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెస్ ప్రభాకర్ మాట్లాడుతూ సైబర్ నేరాలను పసిగట్టాలని కామారెడ్డి పోలీసు కళాబృందం కళాకారులు ఎమ్మెస్ ప్రభాకర్, మద్నూరు ఏఎస్ఐ సుధాకర్, బాన్సువాడ షీ టీం కానిస్టేబుల్ ప్రియాంక లు అన్నారు.మద్నూరులోని తెలంగాణ గురుకుల బాలుర విద్యాలయం జూనియర్ కళాశాలలో కామారెడ్డి పోలీసు కళాబృందంవారిచే సాంకేతిక సైబర్ నేరాలపై, షీ టీం గురించి, డ్రగ్స్, ట్రాఫిక్ పోలీసు రూల్స్ గురించి అవగాహన సదస్సును కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెస్ ప్రభాకర్ మాట్లాడుతూ-సమాజంలోని యువత సైబర్ నేరాలను పసిగట్టాలని, ఇంట్లో తల్లిదండ్రులకు, అక్కాచెల్లెళ్లకు అవగాహన కల్పించాలని విద్యార్థులను కోరారు. ఉదాహరణకు సమాజములో జరుగుతున్న యదార్ధ సంఘటనలను కొన్నింటిని ఉదాహరించి కథారూపములో చెప్పారు. బాన్సువాడ షీ టీం సభ్యురాలు ప్రియాంక మాట్లాడుతూ-మహిళలపట్ల, అక్కాచెల్లెండ్లపట్ల అసభ్యకరంగా ఎవరైనా ప్రవర్తిస్తే 100 నెంబర్ కు డయల్ చేయాలని, వెంటనే షీ టీం వచ్చి నేరగాలను పట్టుకుంటారని




అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు డ్రగ్స్ కు అలవాటు పడవద్దని, మంచిని గ్రహించాలని, చెడును వదిలిపెట్టాలని, అన్నారు. మద్నూరు ఏఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ-రోడ్లపై నడిచే ప్రజానీకం, వివిధ వాహనాలను నడిపేవారు ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని అన్నారు. విద్యార్థులు అన్ని విషయాలను తెలుసుకోవాలని, విద్యలో బాగా రాణించాలని అన్నారు. అన్ని విధాల పోలీసులు రక్షణగా ఉంటారని ఏ విషయమైనా నిర్భయంగా పోలీసులకు ఫోన్ చేసి చెప్పవచ్చని అన్నారు. కామారెడ్డి పోలీస్ కళాబృందం సభ్యులు- సాయిలు, ఎం అనిల్, ప్రిన్సిపాల్ యన్. గంగా కిషోర్, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ సుమన్, ప్రముఖ పద్యకవి, వ్యాఖ్యాత,సంస్కృతో పన్యాసకులు బి వెంకట్, ఉపాధ్యాయులు-వేణుగోపాల్ ,నరహరిప్రసాద్,జే గణేశ్, సంతోష్,రాము, నాగేంద్ర, విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా

## నాగిరెడ్డిపేటలో కొవ్వొత్తుల ర్యాలీ

సూర్య నాగిరెడ్డి పేట



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నాగిరెడ్డి పేట మండల కేంద్రంలో గురువారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ నుంచి ప్రధాన రహదారి గుండా అంబేద్కర్ విగ్రహం వరకు అంబేద్కర్ సంఘం నాయకులు నాయకులు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. కేంద్ర మంత్రి అమీత్ షా కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.మంత్రి చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. ఈ ర్యాలీలో మాజీ జడ్పీటీసీ జయరాజ్, మండల అంబెద్కర్ సంఘం అధ్యక్షుడు బాబురావు, అంబేద్కర్ సంఘం నాయకులు లక్ష్మణ్ ఠాగూర్ , పోచయ్య, ఆత్మకూర్ బాబురావు, బాలాజీ , యాదగిరి, రాజు,సాయిలు, తదితరులు పాల్గోన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సూర్య- బిక్కనూర్



తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేపట్టిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మండల ఉపాధ్యాయులు కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతుగా ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి వైద్య సంపత్, మండల బాధ్యులు భరత్, పాపయ్య, మహేందర్ మండలంలోని ఉపాధ్యాయులు ఉన్నారు.

## తాండూర్‌లో పశు వైద్య శిబిరం

సూర్య నాగిరెడ్డి పేట్



నాగిరెడ్డి పేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ పశువైద్య శిబిరంలో గ్రామంలోని పశువులకు ఉచిత వైద్య చికిత్సలను పశువైద్య అధికారులు అందజేశారు. గ్రామం లోని 30 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలను , 25 పశువులకు సాధారణ చికిత్సలు అందజేశారు. అలాగే 10 గేదెలకు కృత్రిమ గర్భధారణ చికిత్సలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్ రాంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు కిష్టయ్య, శ్రీరాం గౌడ్, సంగయ్య, పశువైద్యాధికారులు డాక్టర్ రవికుమార్, దివ్యశ్రీ, పశు వైద్య సహాయ సిబ్బంది సాయిరెడ్డి, గౌస్ మోయిద్దీన్ ,జయరో, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## బైక్‌కు నిప్పు పెట్టిన దుండగులు

సూర్య మాక్లూర్



ద్విచక్ర వాహనానికి నిప్పు పెట్టిన సంఘటన చోటు చేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం మండలంలోని గుంజీలి గ్రామానికి చెందిన పట్టేపురం కిషన్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనానికి బుధవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## చిరుతపులి సంచారంతో కంచుమల్లో భయాందోళనలు

సూర్య, లింగంపేట్



లింగంపేట్ మండలంలోని కంచుమల్ గ్రామ పరిసర ప్రాంతాల్లో చిరుత పులి సంచరించడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. బుధవారం రాత్రి సీతాయిపల్లి కట్టు కాలువ ప్రాంతంలో చిరుతపులి రోడ్డు దాటుతుండగా గ్రామస్తుల కంట పడింది దాంతో గ్రామస్తులు, వాహనదారులు అటుగా వెళ్లాలంటే భయందోళన చెందుతున్నారు.

## కడుపునొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య

సూర్య- బిక్కనూర్



మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన బందేల శివరాజ్ (45) కడుపు నొప్పి భరించలేక బుధవారం రాత్రి తన మేకల కొట్టంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సాయి కుమార్ తెలిపారు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పంచనామా నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు

## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా నిరసన వ్యక్తం చేసిన యువజన కాంగ్రెస్

సూర్య కామారెడ్డి



కామారెడ్డి పట్టణంలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గడుగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం కామారెడ్డి పట్టణంలోని కమాన్ రోడ్డు వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా గడుగుల శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అమిత్ షా కించపరిచడంతోపాటు ప్రతిపక్షాలను తక్కువ చేసే విధంగా వ్యవహరించారని అన్నారు.అమిత్ షా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దుచేసి అనరుహుడిగా ప్రకటించాలి.పార్లమెంట్ సాక్షిగా యావత్ దేశానికి అమిత్ షా క్షమాపణ చెప్పాలి లేనియెడల ఆందోళనలు ఉదృతం చేసి బిజెపి నాయకులను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ల రవి అజ్మత్ అలీ. రఫీ. సిద్దిక్. విక్రం. లక్క పత్ని గంగాధర్. గుండ రాజు. ఎస్కే అమ్ము. చంద్రకాంత్. రంజిత్. ఎన్ సందీప్. తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి

సూర్య నాగిరెడ్డి పేట్



మండలంలోని బెజ్గం చెరువు తండా గ్రామ మాజీ సర్పంచ్ మంగ్లీ అనారోగ్య కారణంతో బుధవారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న స్థానిక మాజీ జెడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి మృతురాలు మంగ్లీ కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చి కుటుంబానికి అండగా ఉంటానని మనోధైర్యం నింపారు..మాజీ జడ్పీటీసీ వెంట నాయకులు వస్రం నాయక్,కిషన్ నాయక్ తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుపై విచారణ చేసిన ఇంచార్ జిల్లా పంచాయతీ అధికారి

సూర్య రాజంపేట



రాజంపేట మండలంల కేంద్రంలో జిల్లా పంచాయతీ అధికారి ఇంచార్జ్ పివి శ్రీనివాస్ ప్రజావాణి ఫిర్యాదుపై విచారణ చేపట్టారు. ఆర్ అండ్ బి ఏఈతో మాట్లాడి సమస్య పరిష్కారానికి అవసరమైన సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే అప్‌పై అవగాహన కల్పించి, సర్వే త్వరితగతంగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శి అశోక్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో కే. రఘురాం పాల్గొన్నారు.

# సక్రమంగా సర్వే నిర్వహించాలి...జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**- ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వే పరిశీలన .- మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల తనిఖీ.**

సూర్య మోర్తాడ్



ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అవకతవకలు జరగకుండా సక్రమంగా సర్వే నిర్వహించి, ప్రభుత్వం విడుదల చేసిన మొబైల్ యాప్ లో పొందుపర చాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. మోర్తాడ్ మండల కేంద్రంలో బృందాలుగా ఏర్పడి చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వేను గురువారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లబ్ధిదారుల వివరాలు ఎంట్రీ చేసే సందర్భంగా మొబైల్ యాప్ లో ఏవైనా సాంకేతిక లోపాలు ఎలాంటి ఇబ్బందులు ఏవైనా తలెత్తుతున్నాయా అనే విషయంపై సర్వే బృందం వారిని అడిగి తెలుసుకున్నారు. ఈరోజు మోర్తాడ్, వడ్యాట్, గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ముమ్మరంగా సాగుతోంది. రెండు గ్రామాల్లో సర్వే జరుపుతున్న పనితీరు స్వయంగా పరిశీలించారు. ఎన్యూమరేటర్స్ ఇంటింటికి తిరుగుతూ లబ్ధిదారుల వివరాలు సేకరించాల్సిన సమయంలో మెలకువలను అనుసరించాల్సిన పద్ధతులను ఎన్యుమరేటర్స్ కు కలెక్టర్ సూచించారు. ఇదిలా ఉండగా మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ మధ్య ప్రభుత్వం గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డైట్ మెనూ ను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడం జరిగింది. ఇందులో భాగంగా నూతనంగా అమలులోకి వచ్చిన మెనూ ప్రకారం వంటలు వండుతున్నారా లేదా అనే విషయంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంట గదిని నిత్యవ సర సరుకులు నిలువ చేసే గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఏదైతే ప్రభు త్వం విడుదల చేసిన మెనూ ప్రకారం ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందే విధంగా చూడాలన్నారు. విద్యార్థులకు విద్యా బోధనతోపాటు పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం చేసిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజా గౌడ్, తహసిల్దార్ ఎన్. సత్యనారాయణ, ఎంపీడీవో తిరుమల, డిపిఆర్ఓ నిజామాబాద్, గ్రామ కార్యదర్శి సైఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్లో మాట్లాడుతూ.... సిగరెట్ తాగుతూ... వాహనాలు నడుపుతూ పట్టుబడితే లైసెన్స్ రదు

**అమల్లోకి వచ్చిన నూతన వాహన చట్టం."సూర్య" తో ఆర్మూర్ ఎంవిఐ వివేకానంద రెడ్డి.**

సూర్య, ఆర్మూర్



రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన మోటరు వాహనాల చట్టం రూపు దాల్చింది. నిబంధనలను కఠిన తరం చేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. ఇక ఎంతటి వారైనా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడానికి వీలు లేదు. రూల్స్ కు వ్యతిరేకంగా వాహనాలు నడిపితే అధికారులు కఠిన చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి. నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలపై అధికారులు తీసుకునే చర్యల విషయమై ఆర్మూర్ ఎంవిఐ వివేకానంద రెడ్డి "సూర్య" ప్రతినిధితో మాట్లాడారు. ఇకనుండి వాహనాలు నడుపుతూ ఫోన్లో మాట్లాడిన, సిగరెట్ తాగుతూ, మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తామని చెప్పారు. అదేవిధంగా వాహనాలు నడిపే వ్యక్తి అతి జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. టు వీలర్, త్రీ వీలర్, ఫోర్ వీలర్ వాహనాలు నడుపుతున్న సందర్భంలో రూల్స్ తప్పనిసరిగా పాటించాలి. రూల్ 21 ప్రకారం డ్రైవర్లు ప్యాసింజర్లపై దాడులకు పాల్పడితే చర్యలు ఉంటాయి. వాహనాల్లో ఓవర్ లోడుతో వెళ్లిన కేసులు నమోదు చేస్తారు. రూల్ 128 129 ప్రకారం హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపకూడదన్నారు. అదేవిధంగా రోడ్లపై వాహనాలను ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా నిలిపిన కేసులు నమోదు చేయవచ్చు. అత్యవసర సేవలు అందించే అంబులెన్స్ కు తప్పనిసరిగా సైడ్ ఇవ్వాల్సిందే లేనిపక్షంలో డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. అలాగే రోడ్ ట్రాన్స్పోర్ట్ సంబంధిత అధికారులు వాహనాలను నిలుపుమని చెబితే కాదని వెళ్ళిపోతే చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. లైసెన్స్ జారీ చేసే అధికారిని ధిక్కరించిన లైసెన్స్ రద్దు చేయడుతుంది. మైనర్లు వాహనాలు నడిపితే 3 నెలల జైలు, 25 వేల జరిమానా... డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. అందులో మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే మూడు నెలల జైలు శిక్ష, 25 వేల జరిమానా విధిస్తూ కొత్త వాహనాల చట్టం రూపొందినట్లు చెప్పారు. అంతేకాకుండా కేసుల్లో ఇరుక్కున్న మైనర్లకు 25 సంవత్సరాల వయసు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేయబడవన్నారు. వాహన రిజిస్ట్రేషన్ లో తప్పుడు సమాచారం (డాక్యుమెంట్స్) ఇచ్చిన లైసెన్స్ ఇవ్వడానికి వీలుండదన్నారు. నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించి లైసెన్సు పొంది వాటి అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఐడి కార్డ్, బెల్టు, టైలు పంపిణీ ఇంటర్మిడియట్ 1980-82 పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో

సూర్య, నాగిరెడ్డిపేట్



నాగిరెడ్డిపేట్ మండలంలోని బొల్లారం, బంజారా తండా,చీనూర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఐడెంటి కార్డు,టై,బెల్టు,బ్యాచ్లను ఇంటర్మిడియట్ 1980-82 బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థులు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో కామారెడ్డి జిల్లా ఎప్పుడూ ముందుంటుంది

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.**

సూర్య, కామారెడ్డి బ్యూరో



కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, తెలంగాణ విద్యా శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న స్కూల్ ఎర్త్ క్లబ్ - యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం లో భాగంగా కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో లీడ్ ఎర్త్ లీడర్స్ కాంక్లేవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ., సిజిఆర్ సంస్థ, విద్యార్థులను భాగస్వాములను చేసి చేపట్టిన పర్యావరణ కార్యక్రమాలను అభినందించారు. విద్యార్థులందరూ వారి వారి పాఠశాలల్లో, పల్లెల్లో కలిసి కట్టుగా పర్యావరణ సంరక్షణలో పాల్గొని జిల్లాని ఉన్నత స్థాయిలో ఉంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిజిఆర్ అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ., ఒక గొప్ప సంకల్పంతో ప్రారంభించిన యంగ్ ఎర్త్ లీడర్స్ కార్యక్రమం ఈ స్థాయిలో విజయవంతం కావాడానికి ముఖ్య కారణం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే అని కొనియాడారు. విద్యార్థులతో మాకు ఈ సమన్వయం ఇలాగే ఉంటే త్వరలోనే రాష్ట్రాన్ని పచ్చగా మార్చగలమని ధీమా వ్యక్తం చేశారు. ఆచార్య ఉపేందర్ రెడ్డి, వందేమాతరం రవీంద్ర, జడ్పి యచ్ ఎస్ భిక్నూర్ హెచ్ ఎం వారి వారి పర్యావరణ ఉపన్యాసాలతో విద్యార్థులకి చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా, జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. రాజు, డిఆర్డిఓ ఎం. సురేందర్, ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ రామకృష్ణ, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ ఎం. జ్యోతి, డిఏఓ తిరుమల ప్రసాద్ లు హాజరయ్యారు. జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాం రెడ్డి ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ వ్యవస్థాపకులు లక్ష్మారెడ్డి, సిజిఆర్ రాష్ట్ర కార్యదర్శి యానాల వెంకట్ రెడ్డి, సీజీఆర్ సభ్యులు అన్నమయ్య, అనుదీప్, జ్ఞానేశ్వర్, నగేష్, నల్సార్ విశ్వవిద్యాలయ విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి జూనియర్ కళాశాల 1982 బ్యాచ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు సేవే లక్ష్యం

**- ముందుకెళ్తున్న 82 ఇంటర్మీడియట్ బ్యాచ్ బృందం.చేస్తున్న సేవలను కొనియాడుతున్న ఆయా పాఠశాలల పిల్లల తల్లిదండ్రులు .**

**- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఐడి కార్డ్, బెల్టు, టైలు పంపిణీ..**

**- ఎల్లారెడ్డి జూనియర్ కళాశాల ఇంటర్మిడియట్ 1980-82 బ్యాచ్ ఆధ్వర్యంలో పంపిణీ చేసారు**

సూర్య ఎల్లారెడ్డి




ఎల్లారెడ్డి మండలంలోని మిస న్ పల్లి గ్రామ పాఠశాలతో పాటు నాగిరెడ్డిపేట్ మండలంలోని బొల్లారం, బంజారా తండా, చీనూర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఐడెంటి కార్డు, టై, బెల్టు, బ్యాచ్ లను గురువారం మధ్యాహ్నం అందించింది ఎల్లారెడ్డి జూనియర్ కళాశాలలో చదివిన ఇంటర్మిడియట్ 1980-82 బ్యాచ్ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో తమ సొంత డబ్బులతో పేద పిల్లలకు అందజేయడంలో ముందుకు రావడం ఎల్లారెడ్డి నియోజకవర్గం కే ఒక మంచి పేరు సంపాదించారు ఇంటర్ మీడియట్ 82 బ్యాచ్కు చెందిన మిత్రులు తాము సంపాదిస్తున్న దాంట్లో ఎంతో కొంత కూడా పెట్టి పేద పిల్లలకు అనేక రకాలుగా సేవా కార్యక్రమాలను మొదలుపెట్టారు అంకుటిత దీక్షతో మొక్కవోని ధైర్యంతో తాము సంపాదిస్తున్న దాంట్లో కొంత డబ్బు తో గత రెండు సంవత్సరాల నుండి పేద విద్యార్థులకు తమవంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నారు ఈ పేద విద్యార్థి తనకుట లేదు బెల్టు లేదు స్కూల్ యూనిఫామ్ లేదు అని బాధపడకుండా ఉండేందుకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ ఒక స్వచ్ఛంద సంస్థగా ముందుకు వెళ్తున్నారు. వీరు చేస్తున్న సేవల కృషికి ఎంతోమంది సాటి ఉపాధ్యాయులు ప్రభుత్వ అధికారులు



పిల్లల తల్లిదండ్రులు వీరు చేసే సేవను కీర్తిస్తున్నారు ఈ సందర్భంగా సూర్య మేజర్ న్యూస్ 1980-82 బ్యాచ్ తో చరవాణిలో మాట్లాడింది. ఈ సందర్భంగా వారు చరవాణిలో మాట్లాడుతూ. విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. భవిష్యత్తులో విద్యార్థులు బాగా చదువుకొని ఇటు పాఠశాలకు అటు తమకన్నా తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని వారు ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేశారు ,ఈ కార్యక్రమంలో, 1980 -82 బ్యాచ్కు సంబంధించిన నునుగొండ సత్యనారాయణ మూర్తి, చౌదరి, కృష్ణమూర్తి , రాచా ప్ప, వాసుదేవరావు, షాకీర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.